# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT
9948686969
9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 సోమవారం 10 ఫిబ్రవరి 2025

Digital Edition




## తెలంగాణ రైతుల ఖాతాల్లోకి డబ్బులు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణరైతులకు ఇప్పటివరకు కేవలం ఎకరం ఉన్న రైతులకు ఖాతాల్లోనే డబ్బులు జమ చేయగా.. ఇక రేపటి నుంచి రెండు ఎకరాలున్న అన్నదాతల అకౌంట్లలోకి రైతు భరోసా డబ్బులు జయ చేయనున్నట్టు తెలిపింది.గతంలో మాదిరిగానే.. ముందు ఎకరా ఉన్న రైతులకు ఆ తర్వాత రెండు, మూడు ఎకరాలు ఇలా విడతల వారిగా రైతు భరోసా సాయం అందించనుంది ప్రభుత్వం. ఈ మేరకు.. రేపటి నుంచి రెండు ఎకరాలున్న రైతులకు ఎకరాకు రూ.6 వేల సాయాన్ని అందించనున్నట్టు తెలుస్తోంది.

## మణిపూర్ సీఎం రాజీనామా

ప్రజా గొంతుక డెస్క్ మణిపూర్ సీఎం ఎన్ బిరేన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. మణిపూర్ లో గత రెండేళ్లుగా అల్లర్లు జరుగుతున్న విషయం తెలిసిందే.అల్లర్ల కారణంగా మణిపూర్ సర్కార్ తీవ్ర ఆరోపణలు ఎదుర్కుంటోంది. ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పోయిందని అక్కడి విపక్షాలు అనేక సందర్భాల్లో ఆందోళనలు కూడా చేశాయి. సీఎం బిరెన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి ఈ అల్లర్లకు నైతిక బాధ్యత వహించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తూ వస్తోంది. మరోవైపు అధికారంలో ఉన్న బీజేపిలోనూ అంతర్గతంగా కొన్ని విభేదాలు నెలకున్నాయి. మణిపూర్ ప్రజల్లోనే కాకుండా బీజేపి ఎమ్మెల్యేల్లోనూ ప్రభుత్వంపై నమ్మకం లేదని కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు.



## కేటీఆర్ కు టీపీసీసీ అధ్యక్షుడు కౌంటర్

ప్రజా గొంతుక డెస్క్ కులగణన సర్వేపై కేటీఆర్ వ్యాఖ్యలకు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో కులగణన సర్వే పాదర్శకంగా జరిగింది.. కేటీఆర్ ఎలాంటి ఆధారాలు లేకుండా బీసీ కులగణనను తప్పులు తడక అంటున్నారని దుయ్యబట్టారు.ఎంతో శాస్త్రీయంగా లక్షకు పైన సిబ్బందిని పెట్టి ఇల్లిల్లు పరిశీలన చేసి గణన చేయడం జరిగిందని తెలిపారు. కులగణన దేశానికే ఆదర్శంగా చేపట్టాం.. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే భరించలేక కేటీఆర్ ఏదేదో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ ఆదేశాలనుసారం కులగణన సర్వేను కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పంతో పూర్తి చేసిందని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కులగణన సర్వేపై కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదని అన్నారు.




## ఎన్నికలను ఛాలెంజ్‌గా తీసుకోవాలి..

ప్రజా గొంతుక డెస్క్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో నగర మేయర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, గిడ్డంగుల సంస్థ చైర్మన్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. లాఠీ దెబ్బలకు భయపడకుండా కాంగ్రెస్ కోసం కార్యకర్తలు పనిచేశారు.. కార్యకర్తలు కూడా అధికారాన్ని అనుభవించాలని అన్నారు. గౌరవంగా తలెత్తుకుని ఉండే విధంగా పనిచేయాలి.. ప్రతిపక్షానికి అవకాశం లేకుండా కృషి చేసి ఆ కుర్చీలో మనం కూర్చోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఎన్నికలను ఛాలెంజ్‌గా తీసుకోవాలి..పదవిని పిలిచి ఇచ్చే రోజులు వస్తాయని కార్యకర్తలకు సూచించారు.పార్టీని బ్రతికించుకోవాలని కార్యకర్తలకు మంత్రి తుమ్మల తెలిపారు.



## ముస్లింలను బీసీల్లో ఎట్లా చేరుస్తారు?

ప్రజా గొంతుక డెస్క్ ఓవైసీ,రేవంత్ గ్యాంగ్ కలిసి బీసీలను దెబ్బతీసే కుట్ర చేస్తున్నాయని.. కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. నల్లగొండ జిల్లాలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కార్యశాలకు హాజరైన బండి..బీసీ సంఘాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. 'మీ అయ్య జాగీరా.. బీసీల్లో ముస్లింలను ఎట్లా చేరుస్తారు?' అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. సంజయ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.



## ఆ ఇద్దరు అడుగు పెట్టారంటే అక్కడ గెలవాల్సిందే

ప్రజా గొంతుక డెస్క్ బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించే బాధ్యతను తమ భుజస్కందాలపై వేసుకొని వారిని విజయం వైపుగా నడిపించారు. దీంతో అటు సీఎం చంద్రబాబు, ఇటు పవన్ కల్యాణ్‌లు గెలుపునకు మారు పేరుగా మారడంతో పాటుగా దేశ వ్యాప్త రాజకీయాలలో తమదైన శైలిలో పాగా వేశారు. విజయ ధ్వయంగా హిస్టరీ క్రియేట్ చేశారు. సీఎం చంద్రబాబుకు దేశ రాజకీయాల్లో పవర్ సెంటర్‌గా మారడం కొత్తేమి కాకపోయినా.. పవన్ కల్యాణ్‌కు మాత్రం అరుదైన గుర్తింపే అని చెప్పొచ్చు. దీంతో ఏపీ కూటమి ప్రభుత్వ సారధుల పేర్లు దేశ వ్యాప్తంగా మారు మోగుతున్నాయి.తాజాగా శనివారం



వెల్లడైన ఢిల్లీ ఎన్నికల ఫలితాలలో అత్యధిక స్థానాలను సాధించి బీజేపీ చరిత్రను సృష్టించింది. మొత్తం 70 స్థానాలు ఉన్న ఢిల్లీ అసెంబ్లీ నియోజక వర్గాల్లో 48 స్థానాలను సాధించి ఢిల్లీ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుంది. అయితే ఈ విజయంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడి పాత్ర కూడా ఉంది. బాబు ప్రచారం చేసింది చాలా తక్కువ సమయమే అయినా తనదైన శైలిలో ప్రచారం సాగించారు.

## నేటి నుంచి 'భాగ్యనగర్' బంద్

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంలోని రైల్వే ప్రయాణికులకు%ొ% బిగ్ అలర్ట్. రేపటి నుంచి భాగ్యనగర్ ఎక్స్ ప్రెస్ బంద్ కానుంది. దాదాపు 11 రోజుల పాటు భాగ్యనగర్ ఎక్స్ ప్రెస్..బంద్ కాబోతున్నట్లు రైల్వే శాఖ ప్రకటన చేసింది. ఈ భాగ్యనగర్ ఎక్స్ ప్రెస్ ట్రైన్ సేవలను ఉత్తర తెలంగాణ వాసులు.. బాగా వాడతారు. మూడవ లైన్ పనుల కారణంతో సికింద్రాబాద్ కాగజ్నగర్ మధ్య నడిచే ఈ రైలు రాకపోకలను ఈనెల 10వ తేదీ నుంచి అంటే రేపటి నుంచి ఫిబ్రవరి 21వ తేదీ వరకు రద్దు చేయబోతున్నారు. దాదాపు 11 రోజులపాటు ఈ భాగ్యనగర్ ఎక్స్ ప్రెస్ రైలు%ొ% సేవలు ఆగిపోనున్నాయి. సికింద్రాబాద్ నుంచి కాజీపేట, ఉప్పల్ జమ్మికుంట పాత్కపల్లి పెద్దపల్లి రామగుండం మంచిర్యాల కాగజ్నగర్ వరకు దీనిలో నిత్యం ఉత్తర తెలంగాణ వాసులు మాత్రమే ఎక్కువగా ప్రయాణిస్తూ ఉంటారు. అలాగే హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఉద్యోగులు, విద్యార్థులు కూడా హైదరాబాద్ వచ్చేందుకు ఈ ట్రైన్ వాడుతారు.



# ఘనంగా జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2025 ముగింపు

.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మూడు రోజుల పాటు జరిగిన జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2025 ముగింపు వేడుకలు జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది.జిల్లా పోలీస్ శాఖలోని అన్ని విభాగాలలో పనిచేస్తున్న పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ముందుగా ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ గారు 100 మీటర్స్ పరుగు పందెం ఫైనల్ మరియు టగ్ ఆఫ్ వార్ ఫైనల్ మ్యాచ్ లను తిలకించారు.అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఎంతో ఉత్సాహంగా క్రీడా పోటీలలో పాల్గొని తమ ఆసక్తిని చూపినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఉత్కంఠ భరితంగా సాగిన కొన్ని క్రీడా పోటీలను చూసి సిబ్బంది లోని పోరాట పటిమను గమనించానని తెలిపారు.ఈ స్పోర్ట్స్ మీట్లో విభాగాల వారీగా జరిగిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేసి వారికి మెడల్స్ ను అందజేశారు.పోటీ ప్రపంచంలో గెలుపోటములు సహజమని,క్రీడలలోనే కాదు జీవితంలో కూడా ఎదురయ్యే ఒడిదుడుకులను సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సూచించారు.స్పోర్ట్స్ మీట్ ను అద్భుతంగా ఏర్పాటు చేసిన అధికారులు,సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం సబ్ డివిజన్ల వారీగా క్రీడాకారులు స్పోర్ట్స్ మీట్ ముగింపు పేరెడ్ తో ఎస్పీ కి గౌరవ వందనాన్ని సమర్పించారు.భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ విజ్ఞప్తి మేరకు జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ 2025 ను ముగిస్తున్నట్లుగా ప్రకటించారు.అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని పోలీసు అధికారులు,సిబ్బంది ఆనందం వ్యక్తపరిచారు.

# యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులు గా పనిచేయాలి

రాచకొండ భార్గవ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపు కొరకు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని ఆదివారం నాడు చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారంలో వున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత కార్యాలయంలో యువజన కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలం స్థాయి యువజన కాంగ్రెస్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించడానికి యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని, యువజన కాంగ్రెస్ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగొని మౌనిక రమేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బుర్ర శివకుమార్ గౌడ్, పబ్బు శేకర్ గౌడ్, బండి రాజు ముదిరాజ్, జిల్లా కార్యదర్శి గౌస్ ఖాన్, మునుగోడు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొడ్డి శివశంకర్, చింతల రాజు చౌటుప్పల్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముప్పిడి కృష్ణ చైతన్య గౌడ్, చౌట లింగం గౌడ్, నెల్లి గణేష్, గట్టు సాయి, మండల ప్రధాన కార్యదర్శులు వర్కల రాము, మోట మహేందర్, ఆవుల రాజు, ఏలే మురళీకృష్ణ, పబ్బతి వెంకటేశం గౌడ్, సామకుర మధు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు కాంగ్రెస్ పథకాలను తీసుకువెళ్లాలి

బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను అన్ని గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీసుకువెళ్లాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ తెలిపారు. చౌటుప్పల్ మండల కేంద్రం ఎనగంటి తండా గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎనగంటి తండా స్థానిక ఎన్నికల ఇన్చార్జీలు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ. గ్రామంలో నెలకొన్న సమస్యలు వాటి పరిష్కారానికి సంబంధించిన వివిధ అంశాల పై పార్టీ నాయకులతో చర్చించారు.అనంతరం బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. త్వరలో స్థానిక ఎన్నికలు రాబోతున్నందువల్ల కార్యకర్తలు పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పలు సూచనలను, మార్గదర్శకాలను తెలిపారు. జడ్పిటిసి, ఎంపిటిసి,సర్పంచి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కరెంటోతు రాజు నాయక్, అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇప్ప వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ లచ్చు నాయక్, శంకర్ నాయక్, నీలు నాయక్, హాము నాయక్ నాను నాయక్ రఘు నాయక్ గుణామ సక్కు నాయక్, రాము నాయక్,గ్రామ ముఖ్య నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.,

# కార్మిక నేత నారాయణ మేఘాంజి లోఖోండే 128.వ వర్ధంతి.

కామారెడ్డి జిల్లా. బి ఎల్. టి.యు. సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ.
కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బి ఎల్ టి యు జిల్లా కార్యాలయంలో కార్మికోద్యమ నేత నారాయణ మేఘజీ లోఖండే 128 వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నారాయణ మేఘ జీ లోఖండే చిత్రపటానికి బహుజన లెఫ్ట్ మహిళా సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గంగమని పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిఎల్టియు తెలంగాణ రాష్ట్ర నాయకులు వడ్ల సాయి కృష్ణ మాట్లాడుతూ"మేడే అనగానే గుర్తుకు వచ్చేది ప్రపంచ కార్మిక దినోత్సవం ఈ కార్మిక దినోత్సవం భారతదేశంలో కూడా ఘనంగా కార్మికులు నిర్వహించుకుంటారు కానీ భారతదేశంలో మొట్టమొదటి కార్మిక ఉద్యమకారుడైన నారాయణ మేఘజీ లోఖండే గారి వర్ధంతిని కార్మికులోకం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఆయన మహాత్మ జ్యోతిరావు పూలే గారి "సత్యశోధక" ఉద్యమంలో కీలక అనుచరులుగా భారతదేశంలో కార్మికులు ఒక నెలలో 31 రోజు పనిచేయడం ద్వారా కార్మికులకు విశ్రాంతి లేకపోవడం వల్ల కార్మికులు అనారోగ్యం గురవుతున్నారని, కార్మికులకు విశ్రాంతి ఇవ్వాలని ,నారాయణ మేఘజీ లోఖండే ముంబైలోని నూలు పోగు పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికుడిగా కార్మికులందరికీ వారంలో ఒక్కరోజు సెలవు ఇవ్వాలని బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసి ఆదివారాన్ని సెలవుదినంగా ప్రకటించాలని 8 సంవత్సరాల ఉద్యమ అనంతరం ఆదివారం సెలవుగా, భారత దేశంలో కొనసాగుతూ వచ్చింది కాబట్టి ఆదివారాన్ని ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల నుండి ప్రభుత్వ ఉద్యోగుల నుండి సామాన్య కార్మికుడు వరకు ఈరోజు విశ్రాంతి తీసుకుంటున్నారు. కాబట్టి నారాయణ మేఘ జీ లోఖండే వర్ధంతి ని భారతదేశం మొత్తం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్టియు కామారెడ్డి జిల్లా నాయకులు చౌకీ ప్రసాద్,కిష్టమ్మ లు పాల్గొన్నారు.

# కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు ఘన స్వాగతం పలికిన బిజెపి నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ మరియు రూరల్ శాఖ తరపున వరంగల్, ఖమ్మం,నల్గొండ,ఉపాధ్యాయ-అధ్యాపక సంఘాల ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోతం రెడ్డి నామినేషన్ సందర్భంగా నల్లగొండకు వెళ్ళుచున్న కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రులు బండి సంజయ్ కుమార్ కు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి చౌటుప్పల్ మున్సిపాలిటీ లో స్వాగతం పలకడం జరిగింది. అదేవిధంగా పార్టీకి ఆకర్షితులై అంకిరెడ్డి గూడెంకు చెందిన పర్ని సంతోష్ రెడ్డి, మరియు కొందరు టిఆర్ఎస్ కాంగ్రెస్ కార్యకర్తలు బండి సంజయ్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరినారు .ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్, రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ నేత, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా బి ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి మాజీ కౌన్సిలర్స్ పోలోజు శ్రీధర్ బాబు, ఆలే నాగరాజు, ఆలె చిరంజీవి, గుజ్జుల సురేందర్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి, కడారి ఐలయ్య యాదవ్, చినుకుని మల్లేష్ యాదవ్, రాధారపు సత్తయ్య, దిండు భాస్కర్, పప్పు వంశీ, రంగయ్య, దామోదర్ రెడ్డి, మరియు పార్టీ సీనియర్ నాయకులు ,పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, మిత్రులు పాల్గొనడం జరిగింది.





# వికలాంగులకు బస్సు పాసులపంపిణీచేసిన

కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకుడు జుర్కి రమేష్ పటేల్ సామాజిక సేవకు అంకితమై సహాయం చేసిన జుర్కి రమేష్ పటేల్ ప్రజా గొంతుక /, రంగారెడ్డి జిల్లా బ్యూరో.

పార్టీ సీనియర్ నాయకుడు జుర్కి రమేష్ పటేల్ తన స్వంత నిధులతో పిల్లోనిగూడలో 25 మంది వికలాంగులకు బస్సు పాసులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రయోజనభోజులకు పాసులు అందజేశారు.వికలాంగుల ప్రయాణ సౌలభ్యం కోసం ప్రత్యేక బస్సు పాసులు,ఆర్థిక భారం తగ్గించి, రవాణా సౌకర్యం మెరుగుపర్చడం,సమాజ హిత కార్యక్రమాలకు నాయకులు, అధికారులు మద్దతుగా నిలవడం,కార్యక్రమంలో పాల్గొన్నవారు జుర్కి రమేష్ పటేల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,ఆర్టీసీ అధికారి రాజు,వీరాచారి, భీష్మ, కిష్టయ్య, మల్లేష్, లింగం, శ్రీనివాస్, సంపత్, భాను తదితరులు,ఈ కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు పొందింది.,"ఇది నిస్వార్థ సేవకు మేలిమి ఉదాహరణ" అంటూ ప్రయోజనభోజులు జుర్కి రమేష్ పటేల్ సామాజిక సేవా స్ఫూర్తిని కొనియాడారు.వికలాంగుల సహాయార్థం చేపట్టిన ఈ మంచి కార్యక్రమం మరిన్ని సేవా కార్యక్రమాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని ప్రజలు అభిప్రాయపడ్డారు.

# ఎస్సీ వర్గీకరణ చేసిన కాంగ్రెస్ పార్టీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు

41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలకొట్ల యాకూబ్ మాదిగ ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్)





:కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ సీనియర్ నాయకులు మరియు మాదిగ నాయకులతో కలిసి 41వ డివిజన్లో డప్పు చప్పులతో మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు.కలకోట్ల యాకూబ్ మాదిగ మాట్లాడుతూ.....కొన్ని దశాబ్దాల మాదిగల కలను నెరవేర్చుతూ ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి క్యాబినెట్ మంత్రులకు ఎమ్మెల్యేలకు మాదిగ సామాజిక వర్గం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.వర్గీకరణ అంశంలో ముందుకెళ్లడానికి మొదటి నుండి అండగా నిలిచి పూర్తి సహకారం అందించిన మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి కి మంత్రి దామోదర్ రాజనర్సింహ కు హృదయపూర్వక నమస్సుమాంజలులు తెలియజేస్తున్నాం.30 సంవత్సరాల క్రితం పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ దండోరా ఉద్యమాన్ని ఎత్తుకున్నారు.గతంలో ప్రభుత్వాలు మాటలు మాత్రమే చెప్పాయి మాదిగలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసాయి మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు సునీల్ మరియు రాష్ట్ర బృందంతో మాదిగ రిజర్వేషన్ మరియు హక్కుల కోసం పోరాడినము,భవిష్యత్తులో మాదిగలను ఆర్థికంగా విద్యలో రాజకీయంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేయుటలో ముందుంటామని కలకోట్ల యాకుబ్ మాదిగ అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి మాదిగలకు న్యాయం చేయాలనే సంకల్పంతో వర్గీకరణ చేయడం ఎంతో సంతోషకరం వర్గీకరణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని మాదిగలు కాపాడుకుంటారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఆ పార్టీ గెలుపుకు కృషి చేస్తామని తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో మాదిగ కుల సంఘాల నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ యాత్రను జయప్రదం చేయండి:మెదక్ జిల్లా టివిఏ సి జెఏసి సెక్రటరీ బి.చంద్రబానప్ప



ప్రజాగొంతుక(మెదక్ ప్రతి నిది)

విద్యుత్ ఆర్టిజన్లకు వెంటనే కన్వర్షన్ చేయాలని కోరుతూ ఈనెల 11న నిర్వహించ తలపెట్టే యాత్రను విజయవంతం చేయాలని మెదక్ జిల్లా టివిఏసి జెఏసి సెక్రటరీ బి.చంద్రబానప్ప ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 20 నుండి 25 వరకు జిల్లా కేంద్రాలలో రిలే నిరాహార దీక్షలు చేసినప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడం విడ్డురంగా ఉందని ఆరోపించారు.కన్వర్షన్ అమలు చేసిన తర్వాతే జూనియర్ లైన్మెన్,సబ్ ఇంజినీరింగ్,ఆఫీస్ సబార్డినెట్ తదితర పోస్టులను భర్తీ చేయాలని పేర్కొన్నారు.ఒకే విద్యుత్ సంస్థలో రెండు రకాల రూల్స్ ఉండటం సరికాదన్నారు. ట్రాన్స్కో, డిస్కంలలో వేలకిలో మీటర్లు లైన్స్ పెరిగాయని,విద్యుత్ ఉద్యోగుల సంఖ్య పెరగలేదన్నారు.కన్వర్షన్ యాత్ర 11నాటికి మెదక్ జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని, ప్రతీ ఒక్క విద్యుత్ కార్మికులు విధిగా యాత్రలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ నాయకుడు నవీన్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 9:



మెదక్ జిల్లా.శివంపేట మండలం,గూడూరు గ్రామానికి చెందిన నీరుడు రవి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా మృతుని భార్య మంజులకు గూడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్ ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం చేసినారు. ఈ కార్యక్రమంలో పెద్ద నరసింహులు, చిన్న నరసింహులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 9:

మెదక్ జిల్లా.శివంపేట మండలం, దంతాన్ పల్లి గ్రామానికి చెందిన కన్నారం లక్ష్మి అనారోగ్యంతో నిన్న మరణించడం జరిగింది గ్రామస్తుల ద్వారా మన ప్రియతమ నాయకుడు ఆపద్బాంధవుడు శివంపేట మండల ఎక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి అన్నగారికి గ్రామస్తులు చెప్పడం జరిగింది వారి కుటుంబానికి వారి తమ్ముడు చింతల లక్ష్మారెడ్డి అన్నగారి చేతుల మీదుగా వారి కుటుంబానికి తన సొంత డబ్బులు అక్షరాల 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గొల్ల లింగం, గడ్డం వెంకట్ రాములు, గొల్ల దుర్గయ్య దంతాన్ పల్లి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ ప్రజల మరియు సివిఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మాజీ ఎంపీటీసీ శ్యామ్ కుమార్

### పాడె మోసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి ప్రసాద్:

చిల్పూర్ మండలం రాజవరం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి శ్యామ్ కుమార్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆ గ్రామానికి చేరుకొని శ్యామ్ కుమార్ రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని వారి పాడెను మోసి సాను భూతి తెలిపారు. మంచి కార్యకర్తను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి పార్టీ అండగా నిలబడుతుందన్నారు ఎమ్మెల్యే వెంట ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు,రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరాపార్క్ ధర్నాను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ విధానాలను నిరసిస్తూ ఈ నెల 10 ఇందిరాపార్కు దగ్గర నిరుద్యోగులు, రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్షులు బోదాసు నరేష్ అన్నారు. కాకులను కొట్టి గద్దకు 2025బి2026 బడ్జెట్ ఉందని ఈ బడ్జెట్ పాలన పేదలకు ఒరిగింది ఏమి లేదని అన్నారు.



మణుగూరు : సమితి సింగరంలో లక్ష్మీ నరసింహ స్వామి 12,14 తారికులలో జరుగు వార్షిక బ్రహ్మోత్సవాల కు, శాసనసభ్యులు పాయ వెంకటేశ్వర్లకు ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు...

## క్యాన్సర్ బాధితుడికి సాయం అందించిన మండల అధ్యక్షులు గోడిసెల రామనాథం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం



మండలంలో గల పద్మాపురం గ్రామానికి చెందిన ఎండి హమ్మీద్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోడిసెల రామనాథం ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్,కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజల తదితరులు పాల్గొన్నారు

## నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేతలు

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



శంషాబాద్ రాళ్లగూడలో గుర్రంపల్లి రాజు యాదవ్, లావణ్య ల నూతన గృహప్రవేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి డా. ప్రేమ్ రాజ్,, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు.వారితో పాటు బిజెపి సీనియర్ నాయకులు విజయ్ బాస్కర్, మోహన్ సింగ్, చేగు సుధాకర్, బిజెపి కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు కొత్త ఇంటి యజమానులనుఅభినందిస్తూ, వారి ఇంట్లో సంతోషం, శాంతి, అభివృద్ధి కలగాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు పాల్గొని వేడుకను మరింత ఆనందభరితంగా జరిపారు.

## గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి

మహమ్మదాపురం గ్రామంలో నర్సంపేట శాసనసభ సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి,దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రళ్ళ బాబు,దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగ రావు,నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ అధ్యక్షులు డ్యాగం శివాజీ ఆధ్వర్యం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గడ్డే కృష్ణంరాజు ని ప్రధాన కార్యదర్శిగా మురహరి గోవర్ధన్ ని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా అడేపు అనిల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యూత్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



గడ్డే కృష్ణంరాజు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు




మురహరి గోవర్ధన్ ప్రధాన కార్యదర్శి



## పినపాక మాల మహానాడు మండల కమిటీ సమావేశం

ఈ సమావేశంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి గుది గొండ రామకృష్ణ సహాయ కార్యదర్శి దాసరి రవికుమార్ డివిజన్ నాయకులు చీకటి రఘు బోడ సర్వేశ్వరరావు కోడి లెక్కల రమేష్ మండల నాయకులు చెల్లా మోహన్ నల్ల నరేష్ నల్ల సాంబ మహిళా నాయకురాలు సారమ్మ గారు పాల్గొనడం జరిగిందిశాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి గారు రాజ్యాంగ వ్యతిరేకమైనటువంటి ఎస్సీ రిజర్వేషన్లు ప్రవేశపెట్టి ఒక్కరోజులో హడావిడిగా నిర్ణయం తీసుకోవడం తన తెలివి తక్కువ తనానికి నిదర్శనమని 2011 సంవత్సరంలో జరిగినటువంటి సమగ్ర సర్వేలో ఉన్నటువంటి జనాభా ఇప్పుడు ఎలా తగ్గారని ఇది కేవలం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను కాపాడడం కోసమే తప్ప బడుగు బలహీన వర్గాలను ఉద్ధరించడానికి కాదని తెలంగాణ సమాజానికే అర్థమవుతుందని అన్నారు సర్వే రిపోర్టను పరిశీలించకుండా అంత హడావిడిగా రిజర్వేషన్లను పంచడం తన మూర?త్వానికి పరాకాష్ట ఆర్టికల్ 341 సవరించకుండా ఎటువంటి నిర్ణయాలు తీసుకున్న అవి సుప్రీంకోర్టులో చెల్లుబాటు కావని మాలల పక్షాన మాల మహానాడు పోరాడుతుందని కాంగ్రెస్ పాలనకు రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు



## బ్రో కేఫ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బీజేపీ నేతలు

ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో

షాద్నగర్ పట్టణంలోని ఓల్డ్ మహబూబ్ నగర్ రోడ్డులో, భారత్ పెట్రోల్ బంక్ పక్కన బ్రో కేఫ్ గ్రాండ్ ఓపెనింగ్ వేడుక ఘనంగా జరిగింది. ఈ కేఫ్ను వీరన్నపల్లి గ్రామానికి చెందిన పవన్,సోదరులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గముఖ్య అతిథిగా హాజరై, కేఫ్ యజమానులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపడం రాబోయే తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, సుధాకర్ అప్ప, జి. బల్ రెడ్డి, కొత్తూరు మండల బీజేపీ అధ్యక్షుడు అత్తాపూర్ మహేందర్ రెడ్డి %ఉ% కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొని, యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు."బ్రో కేఫ్" ప్రారంభోత్సవ వేడుకను స్థానికులు, బంధుమిత్రులు, బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు ఉత్సాహంగా జరిపారు.

## సిసి కెమెరాలు ప్రారంభించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

-గుర్రంగూడ 26వ డివిజన్ గడ్డం ఎంక్లేవ్ ఫేస్ 1 లో సీసీ కెమెరాలు ప్రారంభోత్సవం చేయడం జరిగింది.... ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం (చిక్కిరి.శ్రీకాంత్):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలోని గుర్రం గూడా లో.....ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో మాజీ సిఎం కేసీఆర్ పోలీసుకి నూతన వాహనాలు అందజేయడం,అదేవిధంగా కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు అనుసంధానం చేసి లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయడం,తద్వారా కంపెనీలు తరలిరావడం విద్యార్థులకు ఉద్యోగాలు ఇయ్యడం జరిగింది అని చెప్పడం జరిగింది.... ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు బి.ఎం.సి రామిడి రాంరెడ్డి ,మాజీ కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి ,నాయకులు ముత్యాల కృష్ణ,గుర్రం సాయి కిరణ్ రెడ్డి,అశోక్,నాయకులు కాలనీవాసులు, మహిళలు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది





# తల్లి జ్ఞాపకార్థం లక్ష గాయత్రి జప యజ్ఞం

ప్రజా గొంతుక ఫిబ్రవరి 9 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ





నల్గొండ జిల్లా, దేవరకొండ %-% మిర్యాలగూడ అశోక్ నగర్ ప్రాంతంలో ఏచూరి రాములమ్మ గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు లక్ష గాయత్రి జప యజ్ఞం నిర్వహించారు. ఈ యజ్ఞాన్ని వారి పెద్ద అల్లుడు వెంపటి వెంకటేశ్వర్లు కుమార్తె వెంపటి లక్ష్మి, చిన్న అల్లుడు కొండూరు ప్రవీణ్ కుమార్ కుమార్తె కొండూరు ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. యజ్ఞంలో గాయత్రి మంత్రాన్ని లక్ష మార్లు జపించడం ద్వారా ఆధ్యాత్మిక శాంతి, కుటుంబ సమృద్ధి, సమాజ సంక్షేమం కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులు యజ్ఞ నిర్వాహకుల నిబద్ధతను ప్రశంసిస్తూ, తల్లి జ్ఞాపకార్థం ఇలాంటి పుణ్య కార్యాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని అభిప్రాయపడ్డారు. యజ్ఞంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ గాయత్రి మాత ఆశీస్సులు లభించాయని, కార్యక్రమం భక్తి పారవశ్యంతో అద్భుతంగా జరిగింది అని నిర్వాహకులు తెలిపారు.

# విలేకరుల ముసుగులో అక్రమ దందాలకు పాల్పడుతున్నా వారిపై కేసు నమోదు

నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్ ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా

విలేకరుల ముసుగులో అక్రమ దందాలకు పాల్పడుతున్న ఏడుగురుపై నీల్వాయి పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్యామ్ పటేల్ కేసు నమోదు చేసినారు వివరాల్లోకి వెళ్తే జక్కుల శ్రీధర్, మొగిలి అనిల్ లు, గోదావరిఖని, రాజన్నల కులానికి చెందిన మారుభేరస్తులు సంపుటం గ్రామంలో 6 ఎద్దులను కొనుగోలు చేసుకుని ఒక మహేంద్ర వ్యాన్లో పెద్దపల్లి పశువుల సంతకు అమ్ముకొనుటకు తీసుకెళుతుండగా తెల్లవారుజామున 3-20 నిమిషములకు ఒక ఫోర్డ్ కార్ నెంబర్ ఏపీ 36 ఎం 1166 గలదానిలో ఏడుగురు రిపోర్టర్లు 1) చొప్పదండి జనార్ధన్ 2) తుంగ రమేష్ 3) మాసాని రమేష్ 4) తోడేటి సంతోష్ 5) జిల్లపల్లి పోచం 6) తగరం వెంకటేష్ 7) దొబ్బల విషువేమనపల్లి వైన్స్ షాప్ దగ్గరలో పశువుల వ్యాను అడ్డగించి తాము విలేకరులమని అందులో ఆవులు ఉన్నాయని, పరిమితికి మించి తీసుకపోతున్నారని, అందులో ఒకరు మూగజీవాల సేవా సంఘం జిల్లా అధ్యక్షుడనని, అట్టి వ్యాన్ సీజ్ చేపిస్తామని, జైలుకు పంపిస్తామని భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు డిమాండ్ చేయగా వారు ఒప్పుకోకపోగా పోలీస్ వారికి సమాచారం ఇస్తున్నామని చెప్పి, మీరు బేరానికి ఇటువైపు వస్తే మీ సంగతి చూస్తామని బెదిరించినారని 20 జనవరి 2025న ఉదయం మూడు గంటలకు ఫిర్యాది అన్న కొడుకు గాదె మహేష్ బర్లను(గేదెల) కొనుక్కొని కల్లంపల్లి నుండి గోదావరిఖనికి వెళ్లుచుండగా కల్లంపల్లి స్కూల్ దగ్గర వాహనాన్ని అడ్డగించి బజరంగ్దళ్, గో సంరక్షకులమని కొందరు, మరికొందరు విలేకరులమని 3 లక్షలు ఇవ్వమని లేకుంటే కేసులు పెడదామని బెదిరించి డబ్బులు ఇవ్వకుంటే మీ సంగతి చూస్తామని బెదిరించినారు వీరి బెదిరింపులకు భయపడి 25 వేల నగదు మహేష్ తన ఫోన్ పే నెంబర్ 9177 322 625 నుండి రిపోర్టర్ తోడేటి సంతోష్ కు ఫోన్ పే నెంబర్ 966 68643 కి బలవంతంగా ఫోన్ పే ద్వారా డబ్బు బదిలీ చేయించినారు 3 ఫిబ్రవరి 2025న పై వ్యక్తులు మళ్లీ మాస్కులు ధరించి ఆవులు ఐలయ్య దున్నపోతులు కల్లంపల్లిలో కొనుక్కొని వ్యానులో గోదావరిఖని తీసుక వెళ్ళుచుండగా దస్నాపూర్ ఆశ్రమ పాఠశాల మూలమలుపు వద్ద ఆపి లక్ష రూపాయలు డిమాండ్ చేసి 15000 నగదు తీసుకోవడం జరిగిందని, వీరందరూ రాజన్నల కులానికి చెందినవారని వీరి ఆగడాలపై బాధితులు ఎవరైనా ఉంటే నిర్భయంగా నిల్వాయి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఎస్సై శ్యామ్ పటేలు పేర్కొన్నారు

# గ్లాడియేటర్స్ కరాటే మరియు తైక్వాండో అకాడమీని ప్రారంభించిన శ్రీరాములు అందెల

ప్రస్తుత సమాజ పరిస్థితులలో మార్షల్ ఆర్ట్స్ విద్యను ప్రతి ఒక్కరు నేర్చుకోవాలి – శ్రీరాములు అందెల
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్





మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ లోని ప్రెస్ కాలనీలో చంద్రశేఖర్ గ్లాడియేటర్స్ కరాటే మరియు తైక్వాండో అకాడమీ ని ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ప్రస్తుత సమాజ పరిస్థితులలో మార్షలార్ట్స్ విద్యను ప్రతి ఒక్కరూ కచ్చితంగా నేర్చుకోవాలని ముఖ్యంగా అమ్మాయిలు తమపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కొనేందుకు మార్షల్ ఆర్ట్స్ విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మార్షల్ ఆర్ట్స్ విద్యపై తల్లిదండ్రులు పిల్లలకు అవగాహన కల్పించాలని తద్వారా ఆత్మ రక్షణతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, మానసిక ధైర్యం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, బడంగ్ పేట్ కార్పొరేషన్ 1,2 అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి, తోట అరేందర్ రెడ్డి, పవన్ కుమార్, మహేందర్, జయంత్ రెడ్డి, ప్రవీణ్ చారి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భ్రమరాంభ సమేత మల్లిఖార్జున స్వామి,రేణుక ఎల్లమ్మ జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజంపేటలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ భ్రమరాంభికా సమేత మల్లిఖార్జున స్వామి,శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతరలో పాల్గొన్నారు..అనంతరం గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి...ఒగ్గు కళాకారుల సన్నిధిలో మల్లన్న స్వామి ఆశీస్సులు తీసుకున్నారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...మల్లిఖార్జున స్వామి కృప,ఎల్లమ్మ తల్లి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని కోరారు.ఒగ్గు కథలు, పోతరాజుల నృత్యలు చూస్తుంటే మనస్సుకు శాంతి చేకూరుతుంది అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాదాయశాఖ చాలా అభివృద్ధి చెందుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఏనుగుల కృష్ణారెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, మాధవరెడ్డి,నిజాంపేట్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కడియాల ఇందిర, నరసింహారెడ్డి,వడ్ల నాగేష్ చారి,గిరిజ కుమారి, సిహెచ్ శ్రీదేవి,,చౌద శ్రీనివాస్,కూన రఘు గౌడ్, ప్రభాకర్ రెడ్డి,నాగిళ్ళ శ్రీనివాస్,చంద్రయ్య,ఉల్లి శామ్,మోటే శ్రీనివాస్,రమేష్ మంజుల్కర్, పులి సందీప్ గౌడ్,మొహమ్మద్ షాకీర్, గుమస్తా మధు,సుజీత్ రెడ్డి,చోటు తదితరులు పాల్గొన్నారు.

# రాజేందర్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన యువకులు కండువా కప్పి ఆహ్వానించిన రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి



భారతీయ జనతా పార్టీ దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ అనే లక్ష్యంతో పనిచేస్తున్న మోదీ పాలనకు ఆకర్షితులై వివిధ పార్టీలనుండి నాయకులు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీ డా ఎంగోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరిన దేశాయిపల్లి గ్రామానికి చెందిన తుత్తురు విష్ణు, బుట్టి రాజు, పాశం రాజేందర్, తుత్తురు శ్రీకాంత్, తుత్తురు రాజు, తుత్తురు ప్రవీణ్,బుసారి నరేష్, పాశం శ్రీకాంత్ అను వీరిని భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ.... దేశ ప్రధాని యువతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ యువభారత్ గా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగాలి అని అన్నారు యువతను రాజకీయాలలో ప్రోత్సహిస్తూ రానున్న రోజుల్లో అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంతో పని చేస్తున్న నరేంద్ర మోడీ గారికి వెంట యువత నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం 21వ, 22%ఝు%బూత్ ల అధ్యక్షులు పొగాకు విగ్నేష్ , పొగాకు దేవేందర్ గారు, మహ్మదాపురం ముదిరాజ్ సంఘ డైరెక్టర్ తాడబోయిన రాజయ్య గారు, కోటగిరి రాజ్ కుమార్ గారు, పొగాకు రాజేంద్రప్రసాద్ గారు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సొంతూరులో గృహప్రవేశానికి ముహూర్తం ఫిక్స్.మెగా ఫ్యాన్స్ కి గుడ్ న్యూస్.


.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ప్రముఖ డైరెక్టర్ అనిల్ రావిపూడి గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. ఈ కామెడీ జానర్ ను నమ్ముకొని,ఫ్యామిలీ ఆడియన్స్ ను టార్గెట్ గా పెట్టుకొని సినిమాలు చేస్తున్న ఈయన,తన దర్శకత్వంలో వచ్చిన ప్రతి సినిమాతో కూడా మంచి విజయాన్ని అందుకుంటున్నారు. ఈ క్రమంలోనే సీనియర్ స్టార్ హీరోలు అనిల్ రావిపూడితో సినిమా చేయడానికి ఆసక్తి కనబరుస్తున్న విషయం తెలిసిందే. సంక్రాంతి సందర్భంగా బడా నిర్మాత దిల్ రాజు నిర్మాణ సారధ్యంలో విక్టరీ వెంకటేష్ హీరోగా'సంక్రాంతికి వస్తున్నాం'అనే సినిమాకు దర్శకత్వం వహించారు. ఈ సినిమా ప్రాంతీయ చిత్రంగా బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకొని,ఏకంగా రూ. 300 కోట్లకు పైగా కలెక్షన్లు వసూలు చేసి సరికొత్త రికార్డు సృష్టించింది. ఇక ఈ సినిమా తర్వాత కాస్త గ్యాప్ ఇవ్వాలనుకున్నారు. అనిల్ రావిపూడి. అందులో భాగంగానే తన సొంత ఊరు అయిన ప్రకాశం జిల్లా చిలుకూరి వారి పాలెంలో తనకంటూ ఒక డ్రీమ్ హౌస్ ను నిర్మించుకున్నట్లు సమాచారం. ఫిబ్రవరి 12వ తేదీన అత్యంత ఘనంగా ఈ గృహప్రవేశాన్ని నిర్వహించనున్నారు. అనిల్ రావిపూడి. ఎన్నాళ్ల నుంచో తన ఆలోచనలకు, తగ్గట్టుగా డిజైన్ చేసుకుంటూ రూపొందించిన ఆ ఇంటికి, ఫిబ్రవరి 12న గృహప్రవేశం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి పలువురు సీనియర్,యంగ్ ,స్టార్ హీరోలు,హీరోయిన్లు గెస్ట్ గా రాబోతున్నట్లు సమాచారంఆ హడావిడి ముగిశాక సెంటిమెంట్ ప్రకారం వైజాగ్ వెళ్లి చిరంజీవి సినిమా స్క్రిప్ట్ వర్క్ మొదలు పెడతారు. మొత్తానికైతే అనిల్ రావిపూడి అటు సొంత ఇంటి కలలు నెరవేర్చుకొని,ఇటు సీనియర్ స్టార్ హీరోలతో వరుస పెట్టి సినిమాలు చేస్తూ మళ్ళీ తన పరంపర కొనసాగించబోతున్నారని చెప్పవచ్చు.

# గరిగుట్ట పెద్దమ్మతల్లి ఆశీస్సులు తీసుకున్న లక్ష్మారెడ్డి

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కేఎల్ఆర్ దంపతుల పూజ
ఘన స్వాగతం పలికిన జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ సేన
ప్రజాగొంతుక ప్రతినిధి, మహేశ్వరం చిక్కిరి.శ్రీకాంత్



హిందూ మతం, దేవుళ్లు ఏ ఒక్కరి సొత్తు కాదు... అందరం మత సామరస్యం పాటించినప్పుడే దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ గరిగుట్ట పెద్దమ్మతల్లి జాతర, బోనాల ఉత్సవాల్లో కేఎల్ఆర్ దంపతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ... కులం, మతాల మధ్య కొన్ని పార్టీలు చిచ్చు పెట్టి పబ్బం గడుపుకుంటున్నాయని అన్నారు. సమైఖ్య భావన అందరిలో రావాలని... మహేశ్వరం నియోజకవర్గంతోపాటు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పెద్దమ్మ తల్లిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. జల్ పల్లి మున్సిపాలిటీని గత పాలకుల మాదిరిగా ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాకుండా.... రోడ్లు, డ్రైనేజీ, విద్య, వైద్య వ్యవస్థలు అభివృద్ధి చేసి ప్రజలకు మేలు చేస్తామని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ సతీమణి విజయారెడ్డి... మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి బాగోగులు తెలుసుకున్నారు. ఏ అవసరం ఉన్నా తనను సంప్రదించాలని మహిళలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, జల్ పల్లి మున్సిపాలిటీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఢిల్లీ విజయం చారిత్రాత్మక విజయం..... జంగిటి మల్లేష్ యాదవ్.

ప్రజాగొంతుక న్యూస్ ఫిబ్రవరి 09,కొండమల్లేపల్లి.



శనివారం వెలువడినటువంటి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో చారిత్రాత్మక విజయం సాధించినందున భారతీయ జనతా పార్టీ సంబరాలు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో అంబరాన్ని అంటినాయి ఈ సందర్భంగా కొండమల్లేపల్లి మండల ప్రధాన కార్యదర్శి జంగటి మల్లేష్ యాదవ్ గారు మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీ ఆగడాలను లిక్కర్ స్కాంలో ఎన్నో కుంభకోణాలు చేసినటువంటి కేజ్రీ వాల్ ను తన్ని తరిమి తన సొంత నియోజకవర్గంలో కూడా గెలవకుండా బుద్ధి చెప్పినటువంటి న్యూఢిల్లీ ప్రజలకు అభివందనాలు చేయడం జరిగింది రాబోయే రోజులలో కూడా మన తెలంగాణ రాష్ట్రంలో ఈ అవినీతి రేవంత్ పాలనను తరిమికొట్టి భారతీయ జనతా పార్టీ జెండా ఎగరడం ఖాయమని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్టిమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజి నాయక్ గారు మండల ప్రధాన కార్యదర్శి జితేందర్ మండల ఉపాధ్యక్షులు కుంభం యాదగిరి యువ మోర్చా జిల్లా కార్యదర్శి భూతరాజు భరత్ కుమార్ మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు ఎండి జహీర్ గంట శీను రమేష్ చందు రమేష్ శ్రీకాంత్ విజయ్ మల్లేష్ మత్రు గణేష్ నాగ దేవేందర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే శంకర్

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



కేశంపేట మండలం, కొండారెడ్డిపల్లి %-% పోమాలపల్లి: రెండు గ్రామాలకు సంబంధించిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల గోడ పత్రికను ఎమ్మెల్యే శంకర్ ఆవిష్కరించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొని బ్రహ్మోత్సవాల ఘనతను వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో:పల్లె ఆనంద్ కుమార్,,పోమాలపల్లి గ్రామ సర్పంచ్ కృష్ణయ్య,డైరెక్టర్ కరుణాకర్,గ్రామ అధ్యక్షులు దర్శన్,,దేవాదాయ కమిటీ సభ్యులు %-% సత్యనారాయణ, గోవర్ధన్ రెడ్డి, బండ మల్లేష్,గ్రామ పెద్దలు %-% శ్రీనివాసరావు, గుబ్బ అశోక్, శ్యామ్ కుమార్, మల్లేష్ గౌడ్,యువ నాయకులు %-% కుమ్మరి కరుణాకర్, వట్టేల లింగం, సూరం శ్రీనివాస్, మావిళ్ళ రమేష్, ఏర్పుల లింగం, వీరమల్ల అనిల్ కుమార్, కానం నర్సింలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.బ్రహ్మోత్సవాల వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించి, భక్తులందరికీ ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించాలని ఎమ్మెల్యే శంకర్ ఆకాంక్షించారు.

# కేసీఆర్ పాలనలో రైతులు సుభిక్షంగా ఉన్నారు

**నర్సంపేట మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట**



బోనస్ బోగస్రైతులను మోసం చేసిన కాంగ్రేస్హామీలు అమలు చేయకపోతే స్థానిక ఎన్నికల్లో రైతులు గ్రామాల్లో తిరగనివ్వరని హెచ్చరిస్తున్నాంకాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఫైర్2లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని 50% మందికి కూడా పూర్తి చేయలేదు.– 2లక్షల పైన రుణం ఉన్న రైతులు మిగతా డబ్బులు బ్యాంకులకు చెల్లించారు..రుణమాఫీ అవుతుందనుకుంటే రైతులు మళ్ళీ అప్పులపాలయ్యారు..రైతు భరోసా 15 వేలు ఇస్తామని 12 వేలకు తగ్గించారు..వాయిదాలతో కాలం వెల్లదీస్తున్నారు..– పెట్టుబడి సాయానికి కోతలు పెట్టారు.నేటికి రైతుభరోసా రైతుల ఖాతాల్లో జమ కాలేదు..– రాజ్యాంగం అమలైన రోజు హామీలు అమలు చేస్తామని మాట తప్పి పవిత్రమైన రాజ్యాంగాన్ని,జనవరి 26 ను అపవిత్రం చేసారు..ఎకరాకు 500 బోనస్ బోగస్ బోగస్ గా మారింది.అన్ని పంటలకు క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామని ప్రకటించి కేవలం సన్న వడ్లకే బోనస్ ఇస్తామని మాట మార్చారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 86,40,000 క్వింటాళ్ళ దాన్యానికి సంబందించిన 432 కోట్ల రూపాయల బోనస్ చెల్లింపులు పెండింగ్ లోనే ఉన్నాయి.ఇంత వరకు రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ కాక రైతులు అదికారుల చుట్టూ తిరుగుతున్నారు..రెండో పంటకు సిద్దం కావాల్సిన రైతులు బోనస్ డబ్బుల కోసం ప్రభుత్వ అదికారుల చుట్టూ తిరిగాల్సిన పరిస్థితి దాపురించింది. ప్రైవేట్ మార్కెట్ లో 3000 రూపాయల వరకు దర ఉన్నా బోనస్ కోసం రైతులు ప్రభుత్వాన్ని నమ్మి దాన్యాన్ని విక్రయించారు.ఇంత వరకు రైతుల ఖాతాల్లో బోనస్ జమచేయకపోవడం దుర్మార్గమైన చర్య..కేసీఆర్ పాలనలో రైతులు సుభిక్షంగా ఉన్నారు. సమయానికి పెట్టుబడి,కరెంట్,నీళ్ళతో వ్యవసాయం పండగైంది..కాంగ్రేస్ పాలనలో వ్యవసాయం దండగలా మారింది..కాంగ్రేస్ అనాలోచిత నిర్ణయారతో రైతు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు..రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు వెంటనే బోనస్ డబ్బులు చెల్లించాలి.. 2 లక్షల రుణమాఫీ,ఎకరానికి 15 వేల రూపాయల రైతుభరోసా,అన్ని పంటలకు బోనస్,కౌలు రైతులకు రైతు భరోసా అమలు చేయాలి.– స్థానిక సంస్థల ఎన్నికల ముందే ఈ హామీలను పూర్తి చేసి గ్రామాల్లోకి రావాలి..లేదంటే ప్రజాతిరుగుబాటు తప్పదని హెచ్చరిస్తున్నాం..మీ బూటకపు 420 హామీలు,బోగస్ గా మారిన బోనస్ లను ప్రజలు గమనిస్తున్నారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న బోనస్ డబ్బులను విడుదల చేయాలని రైతుల పక్షాన బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుంది..

## ఢిల్లీ గెలుపుతో తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మిన్నంటిన విజయోత్సవ సంబరాలు

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి. శ్రీకాంత్



తెలంగాణ బిజెపి రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈరోజు నాంపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించినటువంటి విజయోత్సవ సంబరాల్లో కేంద్ర మంత్రివర్యులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై పార్టీ నాయకులతో కలిసి మిఠాయిలు పంచిపెట్టి బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్లు, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్-1 అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, బీజేవైఎం నాయకులు రామిడి శూరకర్ణ రెడ్డి, పవన్ కుమార్ మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణలో మొదలైన 'స్థానిక' సందడి

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**




తెలంగాణలో 'స్థానిక' సందడి ఊపందుకుంది. మండల ప్రాదేశిక నియోజకవర్గాలు (ఎంపీటీసీలు), జిల్లా ప్రాదేశిక నియోజకవర్గాల్లో(జెడ్పీటీసీలు) ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ముమ్మరంగా కసరత్తు చేస్తోంది.దీంతో గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది. గత ఏడాది నుంచి గ్రామీణులు ఎదురు చూస్తున్న ఈ ఎన్నికల నిర్వహణకు ఒకపక్క రాజకీయ పక్షాలు, మరోవైపు అధికారులు మరికొన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదిఇలా ఉంటే .. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేసింది. గతంలోనే వార్డుల వారీగా ఓటరు జాబితాలను ప్రకటించింది. బ్యాలెట్?పేపర్ల ముద్రణ ఇప్పటికే పూర్తిచేసినట్టు సమాచారం. పోలింగ్? కేంద్రాలను ఖరారు చేశారు. పంచాయతీలకు/వార్డులకు రిజర్వేషన్ కేటగిరీలను ప్రకటించిన తరువాత ఎన్నికలు నిర్వహిస్తారు.ఎన్నికల సంఘం కసరత్తు తాజాగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. మండల ప్రాదేశిక నియోజకవర్గం వారీగా ఓటర్ల జాబితాను ప్రకటించడం, పోలింగ్? కేంద్రాలను ఖరారు చేయడం, ఎన్నికల సిబ్బందికి శిక్షణ తదితర పనుల్లో ఇప్పటికే నిమగ్నమైంది. రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీసు అధికారులు ఈ ఏర్పాట్లలో కీలక పాత్ర పోషిస్తున్నారు. మండల ప్రాదేశిక నియోజకవర్గాల వారీగా.. రూపొందించిన ఓటర్ల జాబితాలపై ఎన్నికల అధికారులు అభ్యంతరాలను స్వీకరిస్తున్నారు. మరికొందరు అధికారులు పోలింగ్? కేంద్రాలను పరిశీలించే పనిలో నిమగ్నమయ్యారు. ఈనెల 15 నాటికి పోలింగ్? కేంద్రాలను ఖరారు చేయాల్సి ఉంది. పోలింగ్ కేంద్రాలకు తగిన సౌకర్యాలు ఉన్నాయో లేదో అధికారులు పరిశీలించిన తరువాత కలెక్టర్కు తుది నివేదికను అందించనున్నారు. నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లుఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి మండలాన్ని కనీసం రెండు, మూడు క్లస్టర్లుగా విభజించాల్సి ఉంది. క్లస్టర్లలోనే అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించేలా ఏర్పాట్లు చేయాలనే పునరాలోచనతో అధికారులు ఉన్నారు. మండల కేంద్రం, దాని పరిసర గ్రామాలను ఒక క్లస్టర్గా గుర్తించే అవకాశం ఉంది. మండలంలోని ఇతర పెద్ద గ్రామాలను మరో క్లస్టర్?చేయాలని భావిస్తున్నారు. నామినేషన్ల స్వీకరణకు ఇతర శాఖల అధికారులను రిటర్నింగ్? అధికారులుగా నియమించనున్నారు. ఆర్వోలుగా గెజిటెడ్ ఆఫీసర్లురిటర్నింగ్ ఆఫీసర్లుగా ..గెజిటెడ్? అధికారుల్ని నియమించడానికి కలెక్టర్లు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వ్యవసాయ, పంచాయతీరాజ్?ఇంజనీరింగ్, నీటిపారుదల శాఖ అధికారుల సేవలను స్థానిక ఎన్నికలకు వినియోగించుకోనున్నారు. పోలింగ్ నిర్వహణకు మండలంలోని టీచర్లతోపాటు ఇతర శాఖల అధికారుల సేవలను వినియోగించుకోనున్నారు. స్టేజీల వారీగా ఎన్నికలునామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అభ్యర్థుల తుది జాబితా ప్రకటన వరకూ జరిగే ప్రక్రియను స్టేజ్?వన్గా భావిస్తున్నారు. పోలింగ్?నిర్వహణకు స్టేజ్?2గా భావించి.. ఇందుకు అవసరమైన సిబ్బందికి శిక్షణ ఇస్తారు. ఇప్పటికే ఎంపీడీవోలు, ఇతర మండల స్థాయి అధికారులకు శిక్షణ ఇస్తున్నారు. సమస్యాత్మక గ్రామాలు గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. అలాంటిచోట్ల అదనపు పోలీసు బలగాలను ఏర్పాటు చేయనున్నారు.

## ఘనంగా వేదాద్రి లక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న

బిఆర్ ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మాజీ జెడ్పిటిసి

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని వేదాద్రి లక్ష్మీ నరసింహస్వామి వారి కల్యాణ మహోత్సవం ఈరోజు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమానికి ప్రముఖ రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు కల్వకుర్తి మాజీ శాసన సభ్యులు జైపాల్ యాదవ్, మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం,తలకొండపల్లి మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్,రంగారెడ్డి జిల్లా జడ్పీ కో-ఆప్షన్ మాజీ సభ్యులు ముజిబర్ రెహమాన్,బీఆర్ఎస్ నాయకులు శరత్ చంద్ర శర్మ,గుత్తి బాల స్వామి,ఈ సందర్భంగా నేతలు, భక్తులు స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మహోత్సవం విజయవంతంగా జరిపేందుకు విశేషంగా కృషి చేశారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై, స్వామివారి కల్యాణాన్ని వీక్షించి, భక్తి భావంతో స్వామివారిని కొలిచారు.ఈ పవిత్ర సందర్భంలో ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారి ఆశీర్వాదాలను కోరారు.

## కొమురం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యేదొంతి మాధవరెడ్డి ఆదివాసీల,గోండుల ఆరాధ్య దైవం కొమురం భీమ్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



నర్సంపేట మండలంలోని మాదన్నపేట గ్రామం లో ఆదివాసీ ల ఆరాధ్య దైవం కొమురం భీమ్ విగ్రహాన్ని నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించారు ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లడుతూ పూర్వం ఆదివాసులు గ్రామాలకు దూరంగా అటవీ ప్రాంతం లో గూడాలలో నివాసం ఉంటూ అడవిలో దొరికే పండ్లు ఫలాలు తింటూ జీవనం గడిపేవాళ్ళని అమరుడు కొమురం భీమ్ నాటి సమాజంతో పోరాడి జల్ జంగిల్ జమీన్ అనే నినాదం తో ఆదివాసీ గొండుల్లో చైతన్యం తీసుకొచ్చి తమ హక్కులకై పోరాడాడు అని కొనియాడారు. నియోజకవ్గంలోని అర్హులైన ఆదివాసీ గోండు లందరికీ ఇదిరమ్మ ఇండ్లతో పాటు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తాము అని అన్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,ఆదివాసీ గోండు నాయకులు తదిపరులు పాల్గొన్నారు,

## స్థానిక సంస్థల ఎన్నికల్లో లాభం ఎవరికి ?!

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట డి కుమార్

పోటీ చేయబోతున్న నాయకుల్లో ప్రశ్నలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో లాభం అధికార పక్షనిగా ప్రతిపక్షాలు రా అని ఆశావహులు మెదులుతున్న ప్రశ్నలు ఆరు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తీర్చడంలో విఫలమైందని ప్రతిపక్షాలు అనతి కాలంలోనే ఇచ్చిన వాగ్దానాలను తీర్చమని అధికార పక్ష నాయకులు ఎవరికి వారే సమాధానం చెప్పుకుంటున్నారు పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని అధికార పక్ష నాయకులు మాటలు టోటల్ పేలుస్తుండగా ప్రతిపక్ష నాయకులు రైతు రుణమాఫీ రైతు భరోసా రైతు ఆత్మీయ భరోసా అన్నిటికీ బాగా నామాలు పెట్టి పింఛన్లు పెంచుతామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు విరగబెట్టింది ఏమీ లేదని సమయం దొరికినప్పుడల్లా అంటూనే ఉన్నారు ఇది ప్రజా ప్రభుత్వం కాదు కోతల ప్రభుత్వమని ప్రతిపక్ష విఆర్ఎస్ బిజెపి దుయ్య పడుతున్నాయి ఆశావాదులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తూ ఎవరు కావాల్సిన విధంగా వారు ప్రజలకు తాయిలాలతో ఆకట్టుకుంటున్నారు ఏది ఏమైనా వచ్చే ఎన్నికలలో తమ సత్తా చాటాలని అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు సిద్ధమవుతున్నారు




## కంఠ మహేశ్వర స్వామి ఆలయంలో పూజ కార్యక్రమానికి పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి

ప్రజా గొంతుక న్యూస్ చెన్నారావుపేట



చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో కంఠ మహేశ్వర స్వామి ఆలయం పూజ కార్యక్రమానికి హాజరై పూజలు నిర్వహించిన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి .ఈ కార్యక్రమంలో వీరి వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ నాయకులు మండల అధ్యక్షుడు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## మానవత్వాన్ని చాటుకున్న ప్రేమ్ కుమార్ గౌడ్

అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్ సెలెక్ట్ అయిన యువకులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్



నల్గొండ అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్ కి సెలెక్ట్ అయిన కొండారెడ్డిపల్లి యువకులు 1)కే.అరుణ్ తేజ్ తండ్రి కర్నేకోట శ్రీనివాస్ 2)పి.చరణ్ తండ్రి పోలేపోగు రాములు 3) జస్వంత్ తండ్రి శివ రవి 4. నందు తండ్రి నాగుల నర్సింహా ఈ యువకులు క్రికెట్ సెలెక్ట్ అయిన సందర్భంగా అభినందించిన యువనాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్ ఖర్చుల కోసం ప్రోత్సహిస్తూ 10 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యాక్రమంలో పాల్గొన్న పల్లె లింగం,కంచుకోట దశరత్,కానం ఉదయ్ గౌడ్, పల్లె భాస్కర్,మాధవ్, శ్రీశైలం యాదవ్, సురేష్ యాదవ్, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణలో బిజెపికి అధికారం కలగానే మిగులుతుంది

41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకోట్ల యాకుబ్
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):



ఢిల్లీ ఎన్నికల ఫలితాలతో తెలంగాణ బిజెపి నేతలు అధికారం కోసం సంబరపడుతున్నారని కానీ అది కలగానే మిగులుతుందని 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకోట్ల యాకూబ్ జోష్యం తెలిపారు.తెలంగాణలో ఉన్న రాజకీయ పరిస్థితుల దృశ్య బిజెపి అధికారంలోకి రాదన్నారు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ఇల్లు,రైతు రుణమాఫీ,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,బడుగు బలహీన వర్గాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు మొదలగు సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయన్నారు కేంద్రంలోని బిజెపి,ప్రతిపక్షంలో ఉన్న టిఆర్ఎస్ ఒక్కటైనా తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వైపే ఉంటారని కలకోట్ల యాకుబ్ ధీమా వ్యక్తం చేశారు.

## కేటీఆర్ ను కలిసిన నర్సాపూర్ ఎమ్మెల్యే


శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 9:



మెదక్ జిల్లా నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి బీసీ ముఖ్య నేతల సమీక్ష సమావేశం అనంతరం హైదరాబాదులో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మరియు యువ నాయకులు సంతోష్ రెడ్డి, పలువురు నాయకులు కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పరిస్థితులను ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కేటీఆర్ కు వివరించడం జరిగింది. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా పార్టీ బలోపేతానికి, అభ్యర్థుల గెలుపుకు పార్టీ కార్యకర్తలను, నాయకులను కలుపుకొని పోయి అభ్యర్థుల గెలుపునకు, అలాగే నియోజకవర్గంలోని పలు సమస్యలను, పరిష్కరించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై వత్తిడి తేవాలని సూచించారు.

## ఘనంగ కట్టమైసమ్మ ,రేణుక ఎల్లమ్మ జాతర

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సూరారం శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ తల్లీ, శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ జాతర మహొత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి.అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో ఉండాలని కోరుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, 130 డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, కరణ్, హరికిరణ్, భాస్కర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, రాజు చారీ, నగేష్ రెడ్డి, తులసి, మౌనిష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయ వార్షికోత్సవం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ లో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి సమేత దేవాలయ124 వార్షికోత్సవ మహొత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.అనంతరం స్వామి వారికీ ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ మేయర్ కొలన్ నీల గోపాల్ రెడ్డి, బొంగునూరి కిషోర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నగేష్ చారీ, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సత్తి రెడ్డి, చిట్ల దివాకర్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూన శ్రీశైలం గౌడ్ ను కలిసిన దుండిగల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను దుండిగల్ మున్సిపల్ నూతన కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ను శాలువాతో సత్కరించి..పుష్పగుచ్చం అందజేశారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు వెంకటేశ్వర్ నాయక్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## యజ్ఞంలాకొనసాగుతున్నఅన్నదానం

.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం – అన్నదానం 167 వ వారం కార్యక్రమంలో భాగంగా కీర్తిశేషులు తూరుగు వెంకటేశ్వరరావు వర్ధంతి సందర్భంగా వారి ఇద్దరు కుమార్తెలు కుమార్తెలు పంపిన వితరణతో. కీర్తిశేషులు కావ్య 10 వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు పంపిన వితరణలతో చర్ల శాంతి భవన్ సమీపంలోని రౌతు నర్సింహారావు కాంప్లెక్స్ తాళ్ళూరి గార్డెన్స్ వద్ద సుమారు 450 మందికి స్వీట్, చికెన్ బిర్యాని తో ఉచిత భోజనాలు పెట్టడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ ప్రతీ ఆదివారం చర్లలో జరిగే సంతకు వచ్చిన పేదవారు ఆకలి కడుపుతో ఇంటికి వెల్లకూడదనే ఓ మహా సంకల్పంతో ఈ కార్యక్రమానికి తెరలేపడం జరిగిందనీ,ఈ 167 వారాలు కూడా దాతలు ఎంతో బాగా సహకరించారనీ,జీవితకాలం జరుపే ఈ మహాయజ్ఞంకు ప్రతీ ఒక్కరూ కూడా ముందుకొచ్చి తమ వంతు సహకరించాలని కోరారు.అలాగే ఈ అన్నదానం కార్యక్రమంలో కూరగాయల వ్యాపారి అయిన బళ్లారి రవి ఉచిత అరటిపండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అన్నదాతలు సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



## మహేశ్వరం మండల కురుమ సంఘం అధ్యక్షునిగా పోల్కం బాలయ్య కురుమ సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా బాలయ్య

బిజెపి పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ కుండే వెంకటేష్ శుభాకాంక్షలు తెలియజేశారు ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కురుమ సంఘం నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మహేశ్వరం గ్రామానికి చెందిన పోల్కం బాలయ్యకినా హృదయపూర్వక అభినందనలు తెలియజేసిన బిజెపి చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ కుండే వెంకటేష్



## శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి వారి 38వ బ్రహ్మోత్సవ ఆహ్వాన వాల్ పోస్టర్ ఆవిష్కరించిన

ప్రజా గొంతుక ఫిబ్రవరి 9 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్లగొండ

డిండి మండల పరిధిలోని దాసరి నెమలి పురం గ్రామంలో తేది అనగా 02.03.2025 నుండి 06.03.2025 గురువారం వరకు జరిగే శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి 38వ బ్రహ్మోత్సవ కార్యక్రమానికి హాజరవ్వాలని కోరుతూ గౌరవ దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ దేవరకొండ పట్టణంలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన శుభ పత్రికను అందజేసిన దాసరి నెమలి పురం గ్రామ నాయకులు కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,మాజి జడ్పీటిసి అరుణ సురేష్ గౌడ్, పి పి ఆర్ రెడ్డి,మాధవ రెడ్డి, మహేష్,మాజి సర్పంచ్ దొండేటి మల్లా రెడ్డి,రంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు నూతన గృహ ప్రవేశానికి హాజరైన బీసీ సంఘం నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు నూతన గృహ ప్రవేశానికిబీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ తో పాటు బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ముఖ్య సలహాదారులు డాక్టర్ పి గోపాల్, డాక్టర్ వియం జయుడు, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందగిరి రజనీకాంత్, జిల్లా కార్యదర్శి మరియు చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి ముదిరాజ్, నర్సంపేట నియోజకవర్గ నాయకులు మరుపల వీరస్వామి కురుమ, వలస రామ్మూర్తి, మోర్తాల రామరాజ్, నియోజకవర్గ మహిళా నాయకురాలు బండి విజయ, నర్సంపేట మండల నాయకులు నూనె రంజిత్, మారపాక రమేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## నాడు వెనుకబాటుతనం, నేడు అభివృద్ధి పథం!!

ఒకటో వార్డ్ కౌన్సిలర్ గౌరీ శంకర్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

ఒకటో వార్డు జూబ్లీనగర్ ప్రాథమిక పాఠశాలలో అభివృధి కార్యక్రమం రోడ్లు,కాలువలు,స్తంభాలు, నూతన ట్రాన్స్ఫార్మర్లు, కరెంట్ తీగలు అభివృధి కార్యక్రమంలో భాగంగా జూబ్లీ నగర్ ప్రాథమిక పాఠశాలలో నాడు,నేడు తరహాలో పాఠశాలకు గతంలో ఎన్నడు లేని విధంగా ఒకటో వార్డ్ కౌన్సిలర్ గౌరీ శంకర్ పెయింట్ చేయించడం జరిగింది. వార్డు విద్యార్థుల భవిష్యత్తుకు ఎలాంటి సహకారేకైన సిద్ధం అని ఆయన అన్నారు. ప్రతి సమస్యకు సహకరిస్తున ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకి, అభివృధికి సహకరిస్తున్న కాలనీ ప్రజలందరికీ ఒకటో వార్డ్ కౌన్సిలర్ గౌరీ శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.








## రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

ప్రజా గొంతుక పెబ్బేరు:

పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామానికి చెందినమాదన్న నరసింహారెడ్డి కుమారుడు భూపాల్ రెడ్డి రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన వధూవరులను ఆశీర్వదించిన ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి పెబ్బేర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇట్టి కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ వాసుదేవ రెడ్డి, సీఈవో వెంకటయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, నారాయణ, మిద్దె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా: ఫిబ్రవరి:09




నల్లగొండ జిల్లా గుర్రంపోడ్ మండల కేంద్రం లో గల నవోదయ హై స్కూల్-2004-05కు చెందిన విద్యార్థుల పూర్వ సమ్మేళనం జరిగింది.... ఈ కార్యక్రమ%శీ% లో ప్రిన్సిపాల్ చంద్ర శేఖర్ రెడ్డి ఉపాధ్యాయులు మధు, నర్సి రెడ్డి, జహంగీర్, మల్లి, గోపాల్,నేహా మరియు విద్యార్థులు నారాయణ,శ్రీధర్, సుధాకర్,హసీనా, శిల్ప తదితరులు పాల్గొన్నారు....

# అండగా నిలిచిన చిన్న నాటి స్నేహితులు

ప్రజాగొంతుకన్యూస్/లింగాలఘణపురం



మండలం వడ్డిచెర్ల గ్రామానికి చెందిన ఎండి ఖాజా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు అండగా నిలిచారు. తమతో పాటు చదువుకున్న మిత్రుడు అకాల మరణం చెందిన విషయాన్ని తెలుసుకొని జెడ్పిఎస్ఎస్ నవాబుపేట్ ప్రభుత్వ పాఠశాల 2005 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు చేయి చేయి కలిపారు. తమ మిత్రుడు ఖాజా కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి అతని భార్య కు 16 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాల మిత్రులు బండ శీను, చిటుకుల అశోక్, కానుగంటి కుమార్, పెండ్లి అశోక్, ఎండి షాబుద్దీన్, పిల్లి భరత్, గండి ప్రవీణ్, బోట్ల శారద, గైని సంపత్, బాల్న సతీష్, బేతి భాస్కర్, కొంగర స్వామి, ఎండి అజుముద్దీన్ పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తా

ప్రొఫెసర్ కోదండరాం హైదరాబాద్ ఫిబ్రవరి.9 మేడిపల్లి ప్రజా గొంతుక డెస్క్





తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటాలు చేసి త్యాగాలు చేసిన ఉద్యమకారులకు న్యాయం చేయాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు ఆదివారం మేడిపల్లి లో ఏర్పాటు చేసిన ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమ మహిళలకు శిక్షణ తరగతుల కార్యక్రమంలో మాట్లాడుతూ ఉద్యమకారుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం ఆమోదించాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఝూర?ంఢ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లుగానే మన రాష్ట్రంలో అమలు చేసి ఉద్యమకారులకు 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాలు ఇంటి స్థలం మిగతా రాయితీలు ఇచ్చి ఆదుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు కోతి మాధవి రెడ్డి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రపోల్ రామ్ రెడ్డి కోశాధికారి చంద్రన్న ప్రసాద్ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్. ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత. గోగు శ్యామల. ప్రసంగించారు సమావేశంలో అంజలి భోగే పద్మ . రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ.వంటి రమేష్ ధనలక్ష్మి. ఏ స్వామి గోపాలు తదితరులు పాల్గొన్నారు

# దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.

ప్రజాగొంతుక న్యూస్ ఫిబ్రవరి 09,కొండమల్లేపల్లి.

ప్రతి ఒక్కరూ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలి -దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది -ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.ప్రతి ఒక్కరూ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం కొండమల్లెపల్లి మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ దేవాలయం మూడో వార్షికోత్సవం సందర్భంగా రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.....దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కేసాని లింగారెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు రమావత్ తులిసిరము, మాజీ వార్డు సభ్యులు పెద్దిశెట్టి సత్యం, వడ్త్యా బాలు, జోహార్ లాల్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



# వడ్లకొండ కృష్ణ(బంటి)ని హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలి

సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ ఎల్. భద్రయ్య   ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



ఇటీవల సూర్యాపేట జిల్లా కేంద్రంలో వడ్లకొండ కృష్ణ (బంటి) ను కుల దురంకార హత్యకు పాల్పడిన హంతకులను కఠినంగా శిక్షించాలని సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ ఎల్ భద్రయ్య డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని టీపిటిఎఫ్ కార్యాలయంలో" కుల, మతాంతర ప్రేమ వివాహాలలో పరువు హత్య ను నివారించడం ఎలా" అనే అంశంపై ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంటి కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. బంటి భార్య భార్గవి కిప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కుల, మతాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వం రక్షణ చట్టం చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం 1989 ని అమలు చేయాలని కోరారు. వంటి హత్య కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించాలన్నారు. కుల, మతాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు తక్షణ సహాయం కింద ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు. బహుజన మహాసభ రాష్ట్ర నాయకులు నారబోయిన వెంకట్ అధ్యక్షతన జరిగినఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, సిపిఐ సీనియర్ నాయకులు దంతాల రాంబాబు,సిపిఐ ఎంఎల్ ప్రజాపంద జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, సామాజిక అధ్యయన వేదిక కోరినర్ రేపాక లింగయ్య, సి యు సి నాయకులు షేక్ కరీం, డిటిఎఫ్ నాయకులు ఎస్.కె ఉమర్, టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి వీరన్న, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కునుకుంట్ల సైదులు, పిడిఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలబోయిన కిరణ్, సామాజిక కార్యకర్త గుండు వెంకన్న, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు బుద్ధ సత్యనారాయణ, డిడిఎఫ్ జిల్లా నాయకులు అనంత భాస్కర్, సామాజిక ఉద్యమకారులునామ నాగయ్య, మాల మానాడు జిల్లా నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.




# ప్రైవేట్ ఉపాధ్యాయులకు 12నెలల జీతం ఇవ్వాలి

ఉద్యోగ భద్రతతో పాటు హెల్త్ కార్డులు ఇవ్వాలి టీపియుఎస్ 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 9) సూర్యాపేట:

రాష్ట్రంలోని ప్రతి ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు 12నెలల జీతాన్ని యాజమాన్యాలు ఇవ్వాలని తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం వ్యవస్థపాక రాష్ట్ర అధ్యక్షుడు బస్కూరి కేపీ కుమార్ డిమాండ్ చేశారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టీపియుఎస్ 2025నూతన సంవత్సరం క్యాలెండర్ ను జిల్లా కమిటీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న ప్రైవేట్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రతతో పాటు హెల్త్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రైవేట్ టీచర్లపై వివిధ పాఠశాలల్లో జరుగుతున్నా దాడులను రాష్ట్ర ప్రభుత్వం అరికట్టాలని ఆయన కోరారు. ఏ ప్రైవేట్ పాఠశాలైన అకారణంగా ఆయా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను తొలగించరాదనీ ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు పిల్లలమర్రి కళింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్,జిల్లా గౌరవ అధ్యక్షులు బచ్చలకూరి జానయ్య,జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, యాదవ్,శెట్టి రాజశేఖర్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. రమేష్, జిల్లా అధికార ప్రతినిధి ఎం.సోమరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి కంచి వెంకన్న,కట్ట%శీ%కూరి లక్ష్మణ్, జిల్లా కోశాధికారి బొడ్డు బాలకృష్ణ,జిల్లా కార్యవర్గ సభ్యులు గాజుల లక్ష్మణ్,రాపర్తి నాగరాజు, తెలంగాణ లెక్చరర్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎల్, నాగేశ్వరరావు నాయక్, తదితరులు పాల్గొన్నారు

# ఓం శ్రీ వాసవి కోటి నామ లిఖిత జప యజ్ఞ పుస్తకాలు ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్,




(ఫిబ్రవరి 9) సూర్యాపేట: శ్రీ వాసవి మాత అనుగ్రహం తో విశ్వశాంతి, అందరికి ఆరోగ్యం, ఆర్య వైశ్యుల ఐక్యత కొరకు "ఓం శ్రీ వాసవి కోటి లిఖిత జప యజ్ఞం చేయ తలపెట్టినట్లు శ్రీ వాసవి మాత సేవా సమితి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఈగా దయాకర్ గుప్త తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి శాంతి ధామం, పెనుగొండ క్షేత్రం పీఠాధిపతి శ్రీ ప్రజ్ఞానంద సరస్వతీ స్వామీజీ వారి కరకమలములచే పెనుగొండ శాంతి ధామం దేవస్థానంలో ఓం శ్రీ వాసవి కోటి నామ లిఖిత జప యజ్ఞ పుస్తకాలను ఆవిష్కరించినట్లు తెలిపారు, ఆర్య వైశ్య కుల గురువు శాంతాశ్రమ మఠాధిపతి శ్రీ వామనాశ్రమ మహా స్వామీజీ హలధిపూర్, కర్ణాటక వారి ఆశీర్వాదం కూడా తీసుకున్నట్లు తెలిపారు.శ్రీ వాసవి మాత భక్తులకు ఓం శ్రీ వాసవి కోటి నామ లిఖిత జప యజ్ఞం పుస్తకాలు ఉచితంగా అందచేస్తామని తెలిపారు.స్వామి వారు ఓం శ్రీ వాసవి అమ్మ వారి పంచాక్షరీ మంత్రం వ్రాసిన వారికి అన్ని శుభములు కలుగుతాయని ఆశీర్వదించారని తెలిపారు.లిఖిత జపం వ్రాయుటకు ఆసక్తి ఉన్న వారు తెలిపితే పుస్తకాలను అందచేస్తామని తెలిపారు. కోటి లిఖిత జపం వ్రాయుట పూర్తి అయిన తర్వాత భక్తుల సహకారంతో జప యజ్ఞం నిర్వహిస్తామని తెలిపారు. గతం లో సూర్యాపేట జిల్లా తో పాటు రాష్ట్రం లోని పలు పట్టణలలో భక్తుల సహకారం తో శ్రీ వాసవి మాత జీవిత చరిత్ర ఇంటింటా పారాయణం, కరోనా సమయంలో శ్రీ వాసవి మాత కోటి నామ జపం చేసి యజ్ఞం కూడా నిర్వహించినట్లు తెలిపారు.



# ఘనంగా గుర్రంపోడు జెడ్పీహెచ్చెస్ 2004-05 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

గుర్రంపోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004-05 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను శాలువా,మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు వారి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆటపాటలతో ఆనందోత్సాహాలతో గడిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, కృష్ణయ్య, కృష్ణారెడ్డి,రఘుపాల్ రెడ్డి, లింగారెడ్డి, కలీం,వెంకటేశ్వర గుప్త, రావుల వెంకటనారాయణ గౌడ్, వద్దిరెడ్డి నరసింహారెడ్డి పూర్వ విద్యార్థులు తేలుకుంట్ల చాణక్య, కూనూరు సైదిరెడ్డి,మేకల కోటిరెడ్డి, షేక్ ఇస్మాయిల్,కట్ట రమేష్,సతీష్,ముద్దం శంకర్, విజయ,ఇందిర,పద్మ,దేవి తదితరులు పాల్గొన్నారు.





# ఎదుల బంధంలో ముత్యాలమ్మ జాతర

ప్రజాగొంతుక: ఫిబ్రవరి 09 :కోటపల్లి

కోటపల్లి మండలం ఎదుల బంధం గ్రామంలో కొలువైన ముత్యాలమ్మ, లక్ష్మీదేవి బోనాల జాతర ప్రారంభం అయింది. ఈ సందర్భంగా ఆదివారం పారిపెల్లి సమీపంలోని ఉత్తర వాహిని గోదావరి నదిలో అమ్మవార్లకి ఆలయ పూజారి, గ్రామ పెద్దలు కలిసి పుణ్య స్నానాలు చేపించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా సోమవారం జాతర జరుగునట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు జేక శేఖర్, పూజారులు జేక లచ్చయ్య, రాజమల్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



ఖైతపురం గ్రామంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపీటీసీ, ఎన్నికల సన్నాహక సమావేశం గౌరవ ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈరోజు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం చింటు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మండలం కాంగ్రెస్ పార్టీ నుండి ఇంచార్జిగా వచ్చిన చింతల సాయిలు గారు మరియు మాజీ ఎంపీటీసీ గోపి సుధాకర్, మాజీ సర్పంచ్ గుడ్డేటి యాదయ్య గార్లు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నటువంటి ప్రజా సంక్షేమ పథకాలు వివరించారు మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ పథకం, గృహానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతనంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డ్ లు, త్వరలో రాబోయే వృద్ధాప్య వికలాంగుల పెన్షన్స్ ఇంకా అనేక పథకాలు గురించి ప్రతి ఓటర్ కు వివరంగా చెప్పి ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి వేపించ్చే విధంగా ప్రయత్నం చేయాలి కాంగ్రెస్ పార్టీ ఏ అభ్యర్థిని ఎన్నికలలో నిలబెట్టిన ఆ అభ్యర్థిని మనం గెలిపించుకుందాం అని తెలిపినారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ వార్డ్ మెంబర్లు గ్రామ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు కాండగట్ల వెంకటరెడ్డి తగరం నాగరాజు, గోపి మహేష్, ముద్ధం పర్వతాలు పక్కిర్ రాంరెడ్డి కందగట్ల నర్సిరెడ్డి వెల్మ మధుసూదన్ రెడ్డి గోపి మురళీ, గోపన బోయిన రాములు తగరం నరహరి గోపి శ్రీశైలం పక్కీర్ అంజిరెడ్డి ముద్దాం మల్లేష్ తగరం వెంకటేశ్ గుడ్డెటి యాదగిరి కొల్కులపల్లి ప్రవీణ్ కొమ్ము నరేందర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

– రావుల స్వామి, గుండెబోయిన ఐలయ్య యాదవ్,

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలోకాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని చౌటుప్పల్ మండలం చింతలగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు రావుల స్వామి, గుండెబోయిన ఐలయ్య యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం చింతలగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రావుల స్వామి, గుండెబోయిన ఐలయ్య యాదవ్, పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ.. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం చింతలగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించామని తెలిపారు . కాంగ్రెస్ పార్టి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేసి, రాబోయే స్థానిక ఎన్నికలలో ఎంపీటీసీ, సర్పంచ్, జడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జువ్వి రఘుపతి, మాజీ సర్పంచ్ ఆవుల రేణుక గణేష్, వార్డు సభ్యులు బొమ్మ కంటి దీపికా కిషోర్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు ఎర్రం శ్రీనివాస్, నాయకులు జువ్వి నిర్మల, బొమ్మ కంటి జానయ్య, కిరణ్ కుమార్, చిరగొని జంగయ్య, ధనరాజ్ శంకర్, జువ్వి యాదయ్య కరుణాకర్ అశోక్, సుర్కంటి బక్కయ్య,బొమ్మ కంటి సుందరయ్య ఎర్నా%శీ% వెంకటేష్, జువ్వి దేవా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై చిరుగోని శంకర్ యాదవ్, బొమ్మ కంటి నరేష్, కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి రావుల స్వామి ఆహ్వానించారు.

# సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణా వైద్య మండలి అధికారుల తనిఖీలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-



తెలంగాణ వైద్య మండలి అధికారుల తనిఖీలు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం సాయంత్రం తెలంగాణ వైద్య మండలి వైస్ చైర్మన్ డా. జి.శ్రీనివాస్ పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డా వి.నరేష్ కుమార్,సభ్యుడు డా.కడాలి విష్ణు ల బృందం ఆధ్వర్యంలో ప్రభుత్వ అనుమతి లేకుండా నకిలీ వైద్యులు నిర్వహిస్తున్న మూడు క్లినిక్ లు, డయాగ్నోస్టిక్ సెంటర్లపై తనిఖీలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ వైద్య మండలి వైస్ చైర్మన్ డా జి.శ్రీనివాస్ మాట్లాడుతూ తనిఖీలలో ఫసిల్ వాడి ప్రాంతంలోని జెమినీ క్లినిక్ నిర్వాహకుడు డి.గోపాల్,అహ్మద్ నగర్ (రాజంపేట రోడ్)లో,మణికంఠ ఫస్ట్ఎయిడ్ సెంటర్ నిర్వాహకుడు డి. మల్కా గౌడ్, పాత బస్టాండ్ ప్రాంతంలోని శ్రీనివాస క్లినిక్ నిర్వాహకుడు కిషన్ రావు, ఎన్.ఎం.సి చట్టం,టి.ఎస్.ఎం.పి ఆర్, క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ చట్టాలకు విరుద్ధంగా ప్రభుత్వ అనుమతి లేకుండా క్లినిక్ లు ఏర్పాటు చేసి వైద్య పరంగా ఎటువంటి విద్యార్హత లేకుండా ఆలోపతి వైద్యం చేయడంతో పాటు ఇష్టరీతినా ఆంటీ బయోటిక్స్,పెయిన్ కిల్లర్,స్టేరాయిడ్ ఇంజెక్షన్స్ తమ వద్దకి వచ్చే రోగులకి ఇస్తునట్టు గుర్తించి ఆధారాలు సేకరించామని అయన అన్నారు.ఈ ముగ్గురు పైన ఎన్.ఎం.సి, టి.ఎస్.ఎం.పి.ఆర్ చట్ట ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు టీజీఎంసీ వైస్ చైర్మన్ డా జి. శ్రీనివాస్ అన్నారు.జెమినీ క్లినిక్ నిర్వహకుడు డి.గోపాల్ డ్రగ్స్ కంట్రోల్ అథారిటీ అనుమతి లేకుండా పెద్ద మొత్తంలో అల్లోపతి మందులు నిల్వ ఉంచారని దీనిపై సంగారెడ్డి జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు టీజీఎంసీ మెంబెర్ డా.కడాలి విష్ణు తెలిపారు.పాత బస్టాండ్ ప్రాంతంలో వెంకటేశ్వర క్లినిక్ నిర్వహిస్తున్న ఆయుర్వేదిక్ వైద్యుడు ఎస్.రవీందర్ పాటిల్, ఆలోపతి వైద్యం చేయడం, ఆంటిబయోటిక్,స్టేరాయిడ్ ఇంజెక్షన్స్ ఇస్తున్నట్టు గుర్తించామని వారికి నోటీసు లు పంపడంతో పాటు,ఆయుష్ కౌన్సిల్ కు ఫిర్యాదు చేయనున్నమని ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చదివి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ అనుమతి లేకుండా శివాలయం రోడ్, రాజం పేట చౌరస్తాలో శ్రీ మంజు డయాగ్నోస్టిక్ సెంటర్ నిర్వహిస్తున్న మూడ్ రంజిత్ పైన సంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి,పారా మెడికల్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేస్తామని పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డా.వి.నరేష్ కుమార్ తెలిపారు.



# ఇందిరమ్మ ఇల్లు ఇంతేనా రేవంత్ రెడ్డి.అవునూరి మధు

.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

'న్యూ డెమోక్రసీ నేత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకై అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలందరికీ ఐదు లక్షల ఇండ్లను ఇస్తానన్నాడు.రేవంత్ రెడ్డి ఇళ్ల స్థలాలు కూడా ఖరారు చేసినట్టుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోగ్రసీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరు మధు అన్నాడు.చర్ల మండలం కొత్తపెల్లి గ్రామంలో జరిగిన జనరల్ బాడీలో ముసలి సతీష్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ లో ఆవునూరు మధు పాల్గొని మాట్లాడుతూలి ఆచరణలో ఉల్లంక్కి అయ్యింది కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీకె ఇల్లు ఇస్తారంట ఆదివాసి పేదలందరూ నీకు ఓట్లు వేయలేదా ఆ రోజు గెలిపించలేదా ఇదేనా నీ పక్షపాత బుద్ధి పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోగ్రసీ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం ఏజెన్సీ ప్రాంతంలో వైద్య సౌకర్యం అందక అనేకమంది గిరిజన ప్రజానీకం చనిపోతున్నారు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అంతట అమల్లోకి తేవాలి మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలి అడవి హక్కుల చట్టం ప్రకారం పేదలందరికీ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి భూమి లేని పేదలకు భూమి పంపకం గురించి ఆలోచన చెయ్యాలి ఏజెన్సీ ప్రాంతంలో కోట్లాది రూపాయలను చెల్లించకుండా గత ప్రభుత్వం మొండి చేయి చూపెడితే ఈనాటి రేవంత్ ప్రభుత్వం దీని ఊసే ఎత్తలేదు ఇప్పటివరకు తునికాకు టెండర్లే నిర్వహించలేదు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల తరఫున గిరిజన తరుపున కార్పొరేట్ పెట్టుబడిదారుల తరపున ఉన్నదా ప్రజలు ఆలోచించాలి తునికాకు యూనిట్లకు టెండర్లు నిర్వహించాలి కట్టకు ఆరు రూపాయలు చెల్లించాలి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చి ప్రజల్ని మోసం పుచ్చి కోట్లు దండుకుంటున్నది పేదలను నిల్వనం ముంచింది.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను అన్ని గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీసుకువెళ్లాలని చౌటుప్ప కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,స్థానిక ఎన్నికల ఇంచార్జి లు బాబా షరీఫ్, కానుగు శేఖర్ ముదిరాజ్ తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగవరం గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు జక్క సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో స్థానిక ఎన్నికల ఇన్చార్జీలు బాబా షరీఫ్,కానుగు శేఖర్ ముదిరాజ్ పాల్గొని మాట్లాడుతూ. గ్రామంలో నెలకొన్న సమస్యలు వాటి పరిష్కారానికి సంబంధించిన వివిధ అంశాల పై పార్టీ నాయకులతో చర్చించారు.అనంతరం బాబా షరీఫ్ మాట్లాడుతూ.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. త్వరలో స్థానిక ఎన్నికలు రాబోతున్నందువల్ల కార్యకర్తలు పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పలు సూచనలను, మార్గదర్శకాలను తెలిపారు.కానుగు శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ జడ్పిటిసి, ఎంపిటిసి,సర్పంచి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఆదిమహా విష్ణు దేవాలయం చైర్మన్ వరకాంతం జంగారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు ఐకమత్యం తొ సమిష్టిగా పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు కృషి చేయాలనీ అన్నారు.జక్క సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలోమాజీ సర్పంచ్ వరకాల మహేందర్ గౌడ్ బొమ్మ మైసయ్య,సురకంటి మోహన్ రెడ్డి సురుగు మల్లేష్ సిలివేరు సత్తయ్య రాములు రామాలయం చైర్మన్ దాచపల్లి మనోహర్ గుప్త ఎజాజ్ చీమర్ల లింగస్వామి సిలివేరు లింగస్వామి అజరత్, ఆదిమూలం శ్రీను బొమ్మ తిరుమలేష్ జక్క యాదిరెడ్డి కోయిగూర బాబు జూపెల్లి యాదయ్య బొమ్మ సాలయ్య జాంగీర్ బొమ్మ లింగస్వామి బోడిగే మల్లేష్ పెంబళ్ల యాదయ్య బొమ్మ మహేష్ గ్రామ ముఖ్య నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.,

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి .

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 9:

మెదక్ జిల్లా.శివంపేట మండల పరిధిలోని ఎదుల్లపూర్ గ్రామంలో తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ స్వగృహంలో బి ఆర్.ఎస్. మండల పార్టీ అధ్యక్షులు రమణగౌడ్ లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఇందులో భాగంగా తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు రాజా రమణా గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేదొకటి చేసేదొకటి హామీలల్లో ఇప్పటికే తొండి చేస్తుందని రిజర్వేషన్లు ఏమాత్రం అలసత్వం వహించిన బీసీల ఆగ్రహానికి ప్రభుత్వం బలికాక తప్పదని వారు మీడియా ముఖంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శివంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య,తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, దొడ్లే అశోక్ ముదిరాజ్,ముత్యాలు, రాజు,సుదర్శన్ గౌడ్. గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి14న తాండ్ర కుమార్ గారి మూడవ వర్ధంతి సభ ను జయప్రదం చేయండి....

**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**



జిల్లా కేంద్రంలో ఎం సిపిఐయు జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ ఏపూరి సోమన్న అధ్యక్షతన రైస్ మిల్లర్స్ బిల్డింగ్ లో జరిగింది సమావేశానికి ముందు ఇటీవల మరణించిన పార్టీ కేంద్ర కమిటీ నాయకులు (రాజస్థాన్) కామ్రేడ్ కే బి శర్మ కి వరంగల్ జిల్లా మాదన్నపేట నాయకులు గాదగోని బాబు మృతి పట్ల సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించి వారికి జోహార్లు అర్పించారు. ఈ ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు లివరికుప్పల వెంకన్న ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ మాట్లాడుతూ పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ మూడవ వర్ధంతి సందర్భంగా ఈనెల 14వ తారీఖున హైదరాబాద్ మహానగరంలో మియాపూర్ ప్రాంతంలో టేక్ నరసింహ నగర్ లో కుమార్ విగ్రహావిష్కరణ బహిరంగ సభ జరుగుతున్నదని ఈ సభకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ చేతుల మీదుగా విగ్రహావిష్కరణ ఉంటుందని వీరితోపాటు తెలంగాణ రాష్ట్ర పార్టీ కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి బిఎల్ఎఫ్ చైర్మన్ నల్లసూర్య ప్రకాష్ తో పాటు వామపక్ష పార్టీల నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. కామ్రేడ్ కుమార్ ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఆ ప్రాంతంలో అనేక కాలనీలు బస్తీలు ఏర్పాటు చేసి ఇండ్లు ఇండ్ల స్థలాలు కోసం అనేక నిర్బంధాలను ఎదుర్కొని జైలు జీవితం గడిపి పేద ప్రజల కోసం అహర్నిశలు కృషిచేసిన వ్యక్తి కామ్రేడ్ కుమార్ విగ్రహావిష్కరణ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారుమిర్యాలగూడ పట్టణంలో ఎం సి పి ఐ యు రాష్ట్ర కమిటీ సమావేశాలు ఈనెల 18 19వ తారీఖున జరుగుతున్నాయని ఈ సమావేశానికి రాష్ట్ర కమిటీ సభ్యులు రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు నక్క శ్రీనివాస్ నలుగురి రమేష్, వేముల పెద్ద నరసయ్య, లింగంపల్లి ఓంకార్, నేతి వేణు, జి నాగరాజు, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు

# నూతన గృహప్రవేశానికి హాజరైన జర్నలిస్టులు



**ప్రజా గొంతు కు న్యూస్, సూర్యాపేట:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు వలివేటి వీరభద్ర శర్మ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు బచ్చు పురుషోత్తం, ఉయ్యాల నరస య్య, పెనుగొండ మల్లికార్జున్, తండు వెంకన్న, దోస పాటి అజయ్, దుర్గం బాలు, ఈ సందర్భంగా జర్నలిస్ట్ లను వీరభద్ర శర్మ శాలువాలతో సన్మానించారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

**ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలం**బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డి పల్లి గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 1999-2000 బ్యాచ్ విద్యార్థులు 25 ఏళ్లు పూర్తి కావడంతో సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం దివంగతులైన ఉపాధ్యాయులు, తోటి స్నేహితుల ఆత్మశాంతి కోసం నివాళులర్పించారు. జ్యోతిని వెలిగించి సిల్వర్ జూబ్లీ వేడుకలను ప్రారంభించారు. ఆనాటి గురువులు సుధాకర్, రఘునందన్ రెడ్డి, ఆనంద్ కుమార్, మహేందర్, రవి కుమార్, మహేందర్, హరిప్రసాద్, ప్రేమసుందర్ రెడ్డి, సోములు, చంద్రారెడ్డిలను శాలువలతో సన్మానించి మెమెంటోలను అందజేశారు. విద్యార్థుల ఆట పాటలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాపర్తి సురేందర్, శ్రీహరి, రాజిరెడ్డి, నరేందర్ రెడ్డి, కోటీశ్వర్ రెడ్డి, ప్రకాష్, రాజమౌళి, అంబాదాస్, అంజయ్య, దుర్గాప్రసాద్, సంతోష్, రమేష్ రెడ్డి, శోభ, అన్నపూర్ణ, మాధవి తదితరులు పాల్గొన్నారు.




# చీటూరు నూతన కురుమ యువజన కమిటీ ఏర్పాటు

**ప్రజా గొంతుక న్యూస్/లింఘాల ఘనపురం:** లింగాల ఘణపురం మండల యువజన కురుమ సంఘం ఆధ్వర్యంలో చీటూరు గ్రామంలో కురుమ యువజన నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులు నోముల భాస్కర్,అధ్యక్షులు ఐల వెంకటేష్,ప్రధాన కార్యదర్శి నోముల పవన్ కళ్యాణ్,ఉపాధ్యక్షులు నకిర్త భాస్కర్,నకిర్త మధు,కోశాధికారి ఐల మధు,ప్రచార కార్యదర్శి ఐల రమేష్,కార్యవర్గ సభ్యులు కేమిడీ లక్ష్మణ్,నోముల ప్రదీప్,చేవెళ్లి అనిల్,ఐల సందీప్,ఐల నాగరాజు,నకీర్త రాజు,మల్లేష్ లను ఎన్నుకున్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా లింఘాల గణపురం మండలం యువజన అధ్యక్షులు దయ్యాల గణేష్,మరియు ప్రధాన కార్యదర్శి బర్ల అనిల్ కుమార్,గౌరవ అధ్యక్షులు నకిర్త వీరస్వామి, ఉపాధ్యక్షులు ఐల రమేష్ పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా అమ్రాజ్ భాగ్యలక్ష్మి



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** హైదరాబాదు గాంధీ భవన్ లో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ బచ్చన్నపేట మండల అధ్యక్షురాలుగా అమ్రాజ్ భాగ్యలక్ష్మి ని అధికారికంగా నియమించడం జరిగింది. శుక్రవారం గాంధీభవన్లో నియామక పత్రాన్ని, సునీత రావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అమ్రాజ్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నన్ను గుర్తించి రెండవసారి బచ్చన్నపేట మహిళా మండల బాధ్యతను అప్పగించినందుకు, నా వంతు కృషిగా మండలంలోని అన్ని గ్రామాల మహిళలతో ఏకమై కష్టపడి పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలుపుతూ, నన్ను మహిళా మండలి అధ్యక్షురాలుగా నియమించినందుకు కాంగ్రెస్ రాష్ట్ర మహిళాఅధ్యక్షురాలు సునీత రావు కు, జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరాకు, జనగామ జిల్లా డిసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, మరియు జనగామ నాయకులకు, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# యువజన కాంగ్రెస్ నాయకులు సైన్యంలా కష్టపడాలి...



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారండీసీసీ కార్యాలయంలో బచన్నపేట మండల వివిధ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా బచన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎద్దు హరీష్ మాట్లాడుతూపార్టీ బలోపేతం కోసం ప్రతి యూత్ నాయకుడు, కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.నాయకత్వం అంటే పదవులు కాదు, బాధ్యతలు అని గుర్తు చేస్తూ, ప్రతి కార్యకర్త పార్టీ కోసం పనిచేసే విధంగా సత్సంకల్పంతో ముందుకు వెళ్లాలని కోరారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, అందరి సమస్యలను పార్టీ స్థాయి నుంచి ప్రభుత్వ స్థాయికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. పలు గ్రామాల యూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.





# గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగరడమే లక్ష్యం....

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి సూచనలతో గ్రామ శాఖ అధ్యక్షుడు చల్ల సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో పడమటి కేశవాపూర్ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదురుకోవడానికి సిద్ధంగా ఉన్నామని గ్రామ శాఖ అధ్యక్షులు సంతోష్ రెడ్డి వెల్లడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు జంగిటివిద్యానాద్ , మాజీ సర్పంచ్ గిద్దల రమేష్ ,సీనియర్ నాయకులు బంధువుల శ్రీనివాస్ గౌడ్,అబ్బాస్. ప్రధాన కార్యదర్శి నరసింహ యాదవ్. ఉపాధ్యక్షులు సుండు రవి. ఎర్రోళ్ల శివ. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాగిత గణేష్, నాయకులు జంగిటి రమేష్,కొమ్ము శ్రీధర్, బైనా ఆంజనేయులు,వడాల మధు, నిమ్మ కరుణాకర్ రెడ్డి, కాగిత వినయ్, బండారి భాస్కర్,ఆరుకొండ విజయ్ కాంత్., ఆరుగొండ సాయిరాం, 100 మంది కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మానసిక పరిస్థితి సరిగా లేక అనారోగ్యంతో మహిళ మృతి

**ప్రజాగొంతుక (పాపన్నపేట)** మానసిక పరిస్థితి సరిగా లేక అనారోగ్యంతో ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల ఆలయ సమీపంలో చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు వివరాలు...నల్గొండ అడవిదేవునిపల్లికి చెందిన లక్ష్మీకోటేశ్వరి(74) తన భర్త చనిపోయినప్పటి నుండి మానసిక పరిస్థితి సరిగా లేక తీర్థ యాత్రలకు తిరుగుతూ ఉంటుండేది.గత పదిహేను రోజుల క్రితం మాఘ అమావాస్య సందర్భంగా ఏడుపాయల ఆలయం వద్దకు వచ్చింది.అనారోగ్యంతో బాధపడుతూ...శనివారం రాత్రి సమయంలో ఆలయ సమీపంలో మృతి చెందింది.అటుగా వెళ్లిన స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.లక్ష్మీకోటేశ్వరీగా గుర్తించి కుటుంబీకులకు సమాచారం అందించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.మృతురాలి కొడుకు త్రివిక్రమ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

